నూతన ప్రధాన అటవీ సంరక్షణాధికారిగా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అటవీ శాఖ నూతన ప్రధాన అటవీ సంరక్షణాధికారిగా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం హైదరాబాద్ లోని అరణ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన అటవీ సంరక్షణాధికారి డాక్టర్ సువర్ణ కు ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. సహకరించిన శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎకో-టూరిజం అభివృద్ధితో పాటు హరిత నిధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఎకో టౌన్ డంపింగ్ యార్డును అడ్డుకుంటాం

- బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇబ్రాహీంపట్నం నియోజకవర్గంలో ఎకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డును అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ అన్నారు. మంగళశారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణ చేయకుండా జపాన్ కంపెనీకి కట్టబెట్టడం సరైంది కాదని చెప్పారు. కమీషన్ల కోసం 494 ఎకరాలు ఎకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డ్‌కి కేటాయించారని అన్నారు. మూసీ పక్కనే డంపింగ్ యార్డు పెడితే వర్షానికి డంపింగ్ యార్డు మురుగు నీరు మూసీలోకి పోతుందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన ఏం చేస్తారని ప్రశ్నించారు. 494 ఎకరాల భూమిలో డంపింగ్ యార్డు బదులుగా ఐటీ కంపెనీలు పెట్టాలని కోరారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే డంపింగ్ యార్డ్‌ను అడ్డుకోకుంటే ఆయనకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాటం చేస్తామన్నారు.

హెల్త్ వెల్ నెస్ సెంటర్ల వైద్యులకు ఫ్యామిలీ మెడిసిన్ లో సామర్థ్యం పెంచాలి

- డాక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంబీబీఎస్ అర్హత కలిగిన వైద్యులకు ఫ్యామిలీ మెడిసిన్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా సార్వత్రిక ఆరోగ్య లక్ష్యాలను సులభంగా చేరుకోగలుగుతామని అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజియన్స్ ఇండియా, ది కాలేజ్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాస్ తెలిపారు. జులై 1న డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా మంది భారతీయులకు సమగ్రమైన, సమానమైన, ఖర్చుతో కూడుకున్న, ఆమోదయోగ్యమైన మరియు సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతంతో సంబంధం లేకుండా, ప్రాథమిక సంరక్షణ ప్రమాణం పూర్తిగా అసమర్థంగా, దయనీయంగా ఉన్నాయని తెలిపారు. సురక్షితం కాని నాసిరకమైన ఆరోగ్య సంరక్షణ గ్రామీణ జనాభాకు ఒక ప్రధాన సమస్యగా మారిందని విచారం వ్యక్తం చేశారు. సమానమైన, ప్రభావవంతమైన ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అత్యంత కీలకమైందని తెలిపారు. జనాభాలో 40 శాతం మందిని కవర్ చేసే ఆయుష్మాన్ భారత్ మెరుగ్గా ఉపయోగించుకోవాలని సూచించారు. ఆయూష్మాన్ భారత్ కార్యాచరణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫ్యామిలీ మెడిసిన్ నైపుణ్యాల్లో శిక్షణ సరిగ్గా అమలు కావడం లేదనీ, దీంతో లక్ష్యం నెరవేరడని తేల్చి చెప్పారు. కేరళలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఫ్యామిలీ హెల్త్ సెంటర్లుగా మార్చారనీ, భవిష్యత్తులో ఫ్యామిలీ ఫిజిషియన్ తీసుకురావాలనే భావనతో నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఏపీలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 2,500 మంది ప్రజలకు ఒకటి చొప్పున 10,032 వైఎస్సాఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సృష్టించడం, వీటిని ఆయుష్మాన్ భారత్ హెచ్ డబ్ల్యూసీలు అని కూడా పిలుస్తున్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో అనుసంధానించబడ్డాయని వెల్లడించారు. ఎంబీబీఎస్ అర్హతలు కలిగిన ఇద్దరు వైద్య అధికారులను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించి, వారిని 12-13 గ్రామ క్లినిక్‌లకు సేవలందించడానికి పునర్వ్యవస్థీకరించారని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లకు ఫ్యామిలీ డాక్టర్లకు ఫ్యామిలీ మెడిసిన్ పై శిక్షణ అవసరమని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ల కొరతను పరిష్కరించడానికి, వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఫౌండేషన్, సర్టిఫికెట్, ఫెలోషిప్, డిప్లొమా కార్యక్రమాలను ఆన్ లైన్ అందుబాటులోకి తేవాలని కోరారు. హెల్త్ యూనివర్సిటీలు ఎఎఫ్ పీఐ, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుంటే ప్రాథమిక వైద్య రంగంలో ఫ్యామిలీ మెడిసిన్ శిక్షణ పొందిన వైద్యులను అందుబాటులోకి తీసుకురావచ్చనీ, తద్వారా ప్రాథమిక స్థాయిలో ఆరోగ్య భారత్ నిర్మాణానికి గట్టి పునాదులు పడతాయని ఆయన తెలిపారు.

6, 7 తేదీల్లో హైదరాబాద్ లో ఏఐఎస్ జీపీఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ జీపీఎఫ్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 6,7 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ లోని టాప్ర రాష్ట్ర అధ్యక్షులు పి.నారాయణరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ కౌన్సిల్ సమావేశాలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమావేశాలకు దేశంలోని 15 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సమావేశాలకు, అతిథులను ఆహ్వానించడానికి, సమావేశాల నిర్వహణ కోసం టాప్ర ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఆహ్వాన సంఘానికి అధ్యక్షులుగా డాక్టర్ ఎల్.అరుణ, కన్వీనర్ గా డాక్టర్ బి.స్వరాజ్ కుమార్, ఆర్థిక కార్యదర్శిగా కొండల రావును, సభ్యులుగా టాప్ర రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. గత ఫిబ్రవరిలో హర్యానాలోని కురుక్షేత్రలో జరిగిన ద్వితీయ మహాసభలలో తీసుకున్న భవిష్యత్ కర్తవ్యాలను జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో సమీక్షించనున్నారు. వచ్చే రెండేండ్ల కాలానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై తీసుకోవాల్సిన కార్యాచరణను నిర్ణయిస్తారు. ముఖ్యంగా సీపీఎస్ పెన్షన్ విధానం స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి, కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాలకు తగ్గించడానికి, ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్లు గౌరవప్రదమైన జీవనం గడపడానికి కావలసిన పరిస్థితుల కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించనున్నారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో టాప్ర గౌరవ అధ్యక్షులు ఎంఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి క్రిష్ణమూర్తి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిగాచీ బాధితులకు న్యాయం చేయాలి

- ప్రొఫెసర్ హరగోపాల్
- ఎస్వీకేలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ - ముషీరాబాద్

సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రకటించిన పరిహారాన్ని వెంటనే అందించి, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం కల్పించేలా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ కోరారు. సిగాచీ ఫార్మా కంపెనీ పేలుడు ఘటనకు ఏడాది పూర్తైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తెలంగాణ పీపుల్స్ జేఏసీ నాయకులు అశోక్ కుమార్, కన్నెగంటి రవి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో హరగోపాల్ మాట్లాడారు. పేలుడు ఘటనలో మరణించిన కార్మికులకు సంబంధించి ఆ కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం ఇప్పటికీ అందకపోవడం ఆందోళనకరమన్నారు. గాయపడిన కార్మికులకు పూర్తి స్థాయిలో వైద్యం, పునరావాసం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాల సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇటువంటి పారిశ్రామిక ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వారి పోరాటానికి మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త డాక్టర్ కె.బాబూరావు, పౌరహక్కుల సంఘం నేత జీవన్ కుమార్, ఎన్‌జీవో సంస్థ ప్రతినిధి వెంకటరెడ్డి, సామాజికవేత్త సంఘమిత్ర తదితరులు పాల్గొని సిగాచీ ఫార్మా పేలుడు ఘటనలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.

విద్యార్థులకు ఆధునిక వసతుల కల్పనే ధ్యేయం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్‌లో నూతన మినీ బ్లాక్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సొసైటీ పరిధిలో నిర్మించిన నూతన మినీ బ్లాక్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ లోని సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థలను దేశంలోనే ఆదర్శ విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ (ఎఫ్ఏసీ) కార్యదర్శి కంభంపాటి శారద, జాయింట్ సెక్రెటరీ (అకడమిక్స్) సక్రు నాయక్, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆపరేషన్ ముస్కాన్

- నెల పాటు నిర్వహణ
- అనాథ పిల్లల రక్షణకు అన్ని విభాగాలు కృషి చేయాలి : సీఐడీ డీజీ చారు సిన్హా

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలో సంఘ వ్యతిరేక శక్తుల బారిన పడిన అనాథ పిల్లలు, బాల కార్మికులను రక్షించడానికి ఆపరేషన్ ముస్కాన్ ను బుధవారం నుంచి నెల పాటు నిర్వహించనున్నట్టు సీఐడీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా మంగళవారం ప్రకటించారు. పోలీస్ విభాగాలతో పాటు పలు బాలల సంక్షేమ సంఘాలు, స్వచంద సంస్థల నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చారు సిన్హా మాట్లాడుతూ.. సమాజంలో అనేక మంది అనాథ పిల్లలు, బాల కార్మికులు, ఇండ్ల నుంచి పారిపోయి వచ్చిన పిల్లలు దారి తప్పి నేరస్తుల బారిన పడి సమాజానికి భారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ఆ పిల్లలను సకాలంలో రక్షించి వారిని తల్లి తండ్రుల వద్దకు చేర్చడంలో, సంరక్షణ కేంద్రాలకు తరలించడంలో సహకారం అందించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ 12వ కార్యక్రమంలో భాగస్వాములందరూ సమిష్టిగా కృషి చేసి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను చారు సిన్హా విడుదల చేశారు.

సీఎం ప్రజావాణి చొరవతో చిన్నారికి పునర్జన్మ

- రూ. 6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ప్రజావాణి చొరవతో 17 నెలల చిన్నారికి పునర్జన్మ లభించింది. శ్వాసకోశ ఇబ్బందులు, నిమోనియా వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆ చిన్నారికి మెరుగైన వైద్య చికిత్సలు అందేలా ఆస్పత్రి వర్గాలతో మాట్లాడి ఫీజు తగ్గేలా చూడటం ద్వారా ఆ చిన్నారి తల్లిదండ్రులకు సీఎం ప్రజావాణి అండగా నిలిచింది. ప్రస్తుతం ఆ చిన్నారి కోలుకొని పూర్తి ఆరోగ్యవంతులయ్యాడు. ఆస్పత్రి ఖర్చుల కింద రూ. 6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రజావాణి ఇన్‌చార్జి జి. చిన్నారెడ్డి మంగళవారం ఆ చిన్నారి తండ్రి భానోత్ శ్రీనుకు అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కే-సముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన క్యాబ్ డ్రైవర్ బానోతు శ్రీను, అంజలి దంపతుల కుమారుడు వైష్ణవ్ నందన్ ఆరోగ్యం క్షీణించింది. దీంతో అతడి తల్లిదండ్రులు ఈ యేడాది జనవరి 7 సీఎం ప్రజావాణికి వచ్చారు. తమ కుమారుడి సమస్య తీవ్రతను వివరించారు. దీంతో సీఎం ప్రజావాణి బృందం చొరవ తీసుకుని ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందేలా చూసింది. తమ కుమారుడిని కాపాడినందుకు చిన్నారితల్లిదండ్రులు సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జి చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబు దంపతుల వీడియో మార్ఫింగ్

- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

నవ తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దంపతుల వీడియోను మార్ఫింగ్ చేశారంటూ నగర సైబర్ క్రైమ్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు అందింది. మంత్రి కి చెందిన ఒక్క వీడియోను సైబర్ క్రైమ్ నేరస్తులు అసభ్యకర రీతిలో మార్ఫింగ్ చేశారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంత్రి తరపు న్యాయవాది ఫిర్యాదు చేశారని దాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామనీ, త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

సంజయ్ జాజుకు టీఎస్పీటీఏ అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు టీఎస్పీటీఏ అభినందనలు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోహిత్ నాయక్, రాష్ట్ర ఎస్‌సీ/ఎస్‌టీ కమిషన్ సభ్యులు రాంబాబు... ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుస్థిర పాలనకు విశిష్ట సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

తెలుగు యూనివర్సిటీ లో ప్రవేశాల గడువు 7 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత (2026–27) విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల దరఖాస్తుల గడువును సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పొడిగించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వవిద్యాలయంలోని పీజీ, యూజీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ, గతంలో నిర్ణయించిన జూన్ 30 గడువును జులై 7 వరకు పొడిగించారు. దరఖాస్తు రుసుం రూ.200 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఆరోపణలే నిజమైతే అమరవీరుల స్థూపం వద్దకు రావాలి

- ఆర్ఎస్పీకి మేడి రవిచంద్ర సవాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకు కట్టుబడి ఉంటే బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ జూలై 2న అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి.. తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర సవాల్ విసిరారు. మంగళవారం గాంధీభవన్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గురుకులాల కార్యదర్శిగా పని చేసిన ప్రవీణ్ కుమార్.. కేసీఆర్ ఆధ్వర్యంలో దోచుకోవడం నేర్చుకున్నారని ఆరోపించారు. ఆయనపై ఉన్న ప్రేమతోనే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారనీ, అనంతరం దళితుల ఓట్లు కాంగ్రెస్ కు పడకుండా చీల్చే ప్రయత్నం చేసి విఫలమయ్యారని తెలిపారు.

TCI LEADERS IN LOGISTICS

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

CIN: L70109TG1995PLC019116

రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెంబర్లు 306 &307, 3వ అంతస్తు,1-8-271 నుంచి 273, అశోకా భూపాల్ ఛాంబర్స్, ఎస్.పి. రోడ్డు, హైదరాబాద్-500 003 (తెలంగాణ)

కార్పొరేట్ కార్యాలయం: టిసిఐ హౌస్, 69, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్-32, గురుగ్రామ్-122 001 (హర్యానా)

Tel: +91 124 2381603-06 | E-mail : secretarial@tcil.com,Website: www.tcil.com

వీడియో కాన్ఫరెన్సింగ్/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించనున్న 31వ వార్షిక సర్వసభ్యసమావేశం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల యొక్క యొక్క **31వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") గురువారం,30, జులై, 2026, ఉ.గం.10-15కు** వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఏవిఎం") కంపెనీల చట్టం,2013లోని వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా మరియు దీనితో పాటుగా సంబంధిత రూల్స్ ప్రకారం మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ద్వారా జారీ చేయబడిన ("ఎంసిఎ") మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి") ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ప్రకారం ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.ఈ సమావారాన్ని సభ్యులందరికీ చేరవేయబడుతుంది.

వర్తింపదగిన ఎంసిఎ మరియు సెబి సర్క్యులర్స్‌తో పాటుగా 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక ("ఎఫ్‌వై26") మరియు దీనితో పాటుగా ఏజిఎం నిర్వహణ నోటీసు ("వార్షిక నివేదిక") వాటాదారులందరికీ అనగా ఎవరైతే పేర్లు సభ్యుల యొక్క రిజిస్టర్‌లో కటాఫ్ తేదీ నాటికి అనగా శుక్రవారం,3,జులై,2026 నాటికి నమోదై ఉన్నదో వారందరికీ ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా కంపెనీ వద్ద రిజిస్టర్ చేసుకున్న ఇ-మెయిల్ చిరునామాలకు పంపబడుతుంది, దీని యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("ఆర్టీఏ") అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్") లేదా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ("డిపిస్") ద్వారా పంపబడుతుంది.

ఏజిఎం నోటీసుతో పాటుగా ఎఫ్‌వై26 యొక్క వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tcil.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ వద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.bseindia.comవద్ద www.nseindia.comలో మరియు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://www.kfintech.com వద్ద అందుబాటులో ఉంటుంది.

డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న సభ్యులు మరియు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలు రిజిస్టర్ చేయబడలేదో వారంతా వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను సంబంధిత డిపిల వద్ద రిజిస్టర్ చేసుకోవాలి/ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వాటాదారులు ఎవరైతే వారి యొక్క వాటాలను భౌతిక రూపంలో కలిగి ఉన్నారో వారంతా వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ యొక్క ఆర్టీఏ వద్ద అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://kprism.kfintech.com/signup వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది లేదా einward.ris@kfintech.com వద్ద లిఖితపూర్వకంగా సంప్రదించాల్సి ఉంటుంది.

వాటాదారులంతా విసి/ఓఏవిఎం సదుపాయం ద్వారా ఏజిఎంకు హాజరు కావొచ్చును మరియు కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 103 ప్రకారం వారి యొక్క హాజరును కోరం నిమిత్తం లెక్కించబడుతుంది. కంపెనీ వారు వారి యొక్క అర్హులైన వాటాదారులంతా ఓటు నమోదు చేసేందుకు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నారు ఎవరైతే వారి యొక్క పేర్లు సభ్యుల యొక్క రిజిస్టర్/లబ్ధిదారులైన యజమానుల ద్వారా నిర్వహించే జాబితాలో గురువారం, 23,జులై,2026 నాటికి (ఇ-ఓటింగ్ కోసం కటాఫ్ తేదీ) వారంతా ఏజిఎం నోటీసులోని తీర్మానాలపై మరియు ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఓటు నమోదు చేయవచ్చును. ఏజిఎం నోటీసులో రిమోట్ ఇ-ఓటింగ్ కోసం అనుసరించాల్సిన పద్ధతులు మరియు విసి/ ఓఏవిఎం సదుపాయం ద్వారా ఏజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు పేర్కొనబడినవి.

కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 26,మే,2026 తేదీన నిర్వహించుకున్న వారి యొక్క సమావేశంలో ఎఫ్‌వై26 యొక్క ప్రతి వాటాపై తుది డివిడెండ్ రూ.1.00గా ప్రతిపాదించడం జరిగింది. ఒకవేళ ఏజిఎం వద్ద డివిడెండ్ నిర్ధరితమైనట్లయితే శుక్రవారం, జులై,17,2026 ("రికార్డు తేది") నాటికి ఎవరైతే సభ్యుల యొక్క పేర్లు రిజిస్టర్‌లో కనిపిస్తున్నవో వారందరికీ చెల్లించడం జరుగుతుంది.

అమల్లో ఉన్న నిబంధనల మేరకు 1,ఏప్రిల్,2024 నుంచి భౌతిక రూపంలో వాటాలను కలిగి ఉన్న వాటాదారులందరికీ ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే డివిడెండ్ చెల్లించడం జరుగుంది. పాన్ రిజిస్టర్ చేసిన తర్వాత, సంప్రదించే వివరాల యొక్క నమోదు, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు కంపెనీ యొక్క ఆర్టీఏ వద్ద స్పెసిమన్ సంతకం తదితరమైనవి కెవైసి ద్వారా చేసిన వారికి మాత్రమే చెల్లింపు జరపడం జరుగుతుంది.

ఆదాయ పన్ను చట్టం,2025 ("ద ఐటీ యాక్ట్")లోని నిబంధనల ప్రకారం, సవరించబడింది, వాటాదారుల చేతుల్లో డివిడెండ్ ఆదాయంపై పన్ను విధించబడుతుంది, మరియు కంపెనీ వారు సోర్సు వద్ద వర్తింపదగిన రేట్లు ప్రకారం పన్నును తగ్గించుకోవాల్సి ఉంటుంది ("టిడిఎస్"). వాటాదారులంతా సంబంధిత డాక్యుమెంట్లను సోమవారం, 20,జులై,2026 కంటే ముందుగా సమర్పించాల్సి ఉంటుంది, తద్వారా కంపెనీ వారు టిడిఎస్ యొక్క సరైన రేటును నిర్ణయిస్తారు. పూర్తి వివరాల కోసం, వాటాదారులంతా కంపెనీ యొక్క వెబ్‌సైట్‌ను www.tcil.comవద్ద సంప్రదించగలరు. ఈ విషయంలో సందేహాలు ఉన్నట్లయితే దయచేసి einward.ris@kfintech.com వద్ద సంపించి నివృత్తి చేసుకోవాల్సి ఉంటుంది.

వాటాదారులందరికీ అభ్యర్థించునది ఏమనగా వారంతా ఏమైనా మార్పులున్నట్లయితే తెలియజేయాల్సి ఉంటుంది, వారి యొక్క పేరు, తపాలా చిరునామా, ఇ-మెయిల్ చిరునామా, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్, నామినేషన్, బ్యాంక్ ఖాతా వివరాలను మరియు సంబంధిత వివరాలను 1) సంబంధిత డిపిల వద్ద ఒకవేళ వారి యొక్క ఖాతాలు డీమెటీరియలైజ్ రూపంలో ఉన్నట్లయితే 2) కంపెనీ